# Andhra Prabha

## Phino Money Mart Services

**Date: 14/10/2015 | Edition: Hyderabad | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 7**

**Clip: 1 of 1**

బ్యాంకు ఖాతాలు లేనివారికి

# ఫినో మనీ మార్ట్ సేవలు

● అజయ్ పరిహార్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస వెళ్ళేవారికి ఫినో మనీ మార్ట్ బ్యాంకింగ్ తరహా సేవలు అందించనుంది. నిరక్షరాస్యులు, తక్కువ ఆదాయంతో బ్యాంకు ఖాతాలు లేనివారికి తమ సంస్థ సేవలు అందిస్తుందని ఫినో మనీ మార్ట్ జోనల్ హెడ్ అజయ్ పరిహార్ చెప్పారు. హైదరాబాద్ నుంచి యూపీ, బీహార్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో ఉన్న తమ కుటుంబాలకు ఫోన్ నెట్‌వర్క్ ద్వారా డబ్బు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ సేవలకు నామమాత్రపు రుసుము వసూలు చేస్తామని చెప్పారు.

బ్యాంకు ఖాతాలు లేని వలస కూలీలకు నగదు బదలీ కోసం రిజర్వ్ బ్యాంకు ఈ అవకాశం కల్పించిందని ఆయన చెప్పారు. దేశంలో రిలయన్స్, ఐడియా, చోళమండలం తదితర 11 సంస్థలకు అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు. తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో ఈ సేవలు అందిస్తుందని అజయ్ పరిహార్ తెలిపారు. డబ్బు పంపడంతోపాటు యుటిలిటీ బిల్లులు, మొబైల్, డీటీహెచ్ రీచార్జ్, సూక్ష్మ బీమా కొనుగోలు, స్నాప్ డీల్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్, యాత్రా ద్వారా టికెట్లు రిజర్వ్ చేసుకునే సర్వీసులు తమ సంస్థ అందిస్తుందని ఆయన వివరించారు. తమ సంస్థ దేశంలో 450 మార్ట్‌లను ఏర్పాటు చేసిందని, దక్షిణాది రాష్ట్రాల్లో 43 ఔట్‌లెట్లు ప్రారంభించిందని ఆయన తెలిపారు.